रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रु. १५-००
Price Rs. 15-00
మూల్యము : రూ. 15-00

भारत का राजपत्र
The Gazette of India
భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | गुरुवार | ७ एप्रिल, २०२२ | फाल्गुण | खंण्ड ३० |
| No.1 | New Delhi | Thursday | 7 April, 2022 | Phalguna | Vol. 30 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | గురువారము | 7 ఏప్రిల్, 2022 | ఫాల్గుణ | సంపుటము 30 |


## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 22nd February, 2022

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Election Commission (Conditions of Service of Election Commisioners and Transaction of Business) Act, 1991 [Act No.11 of 1991], (2) The Disaster Management Act, 2005 [Act No.53 of 2005] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) ఎన్నికల కమీషను (ఎన్నికల కమీషనర్ల సేవా షరతులు మరియు వ్యవహార నిర్వహణ) చట్టము, 1991 (1991లోని 11వ చట్టము), (2) విపత్తు నిర్వహణ చట్టము, 2005 (2005లోని 53వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# [2][ఎన్నికల కమీషను (ఎన్నికల కమీషనర్ల సేవా షరతులు మరియు వ్యవహార నిర్వహణ)] చట్టము, 1991

## 1991లోని 11వ చట్టము

[25 జనవరి, 1991]

**ప్రధాన ఎన్నికల కమీషనరు మరియు ఇతర ఎన్నికల కమీషనర్ల సేవా షరతులు [1][మరియు ఎన్నికల కమీషను, వ్యవహార నిర్వహణ ప్రక్రియను నిబంధించుటకు మరియు అందుకు సంబంధించిన] లేదా అనుషంగికమైన విషయములను నిర్ధారించుటకైన చట్టము.**

భారత గణరాజ్యము యొక్క నలభై ఒకటవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము-I

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును [2][ఎన్నికల కమీషను (ఎన్నికల కమీషనర్ల సేవా షరతులు మరియు వ్యవహార నిర్వహణ)] చట్టము, 1991 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము.

2. ఈ చట్టములో, సందర్భము ఇతర విధముగా కోరబడిననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "ప్రధాన ఎన్నికల కమీషనరు" అనగా సంవిధానపు 324వ అనుచ్ఛేదము క్రింద నియమించబడిన ప్రధాన ఎన్నికల కమీషనరు అని అర్థము;

[3][(బి) "ఎన్నికల కమీషను" అనగా సంవిధానము యొక్క 324వ అనుచ్ఛేదములో నిర్దేశించబడిన ఎన్నికల కమీషను అని అర్థము;]

[4][(సి)] "ఎన్నికల కమీషనరు" అనగా సంవిధానము యొక్క 324వ అనుచ్ఛేదము క్రింద నియమించబడిన ఎవరేని ఇతర ఎన్నికల కమీషనరు అని అర్థము.

### అధ్యాయము-II

### ప్రధాన ఎన్నికల కమీషనరు మరియు ఎన్నికల కమీషనర్ల వేతనము మరియు ఇతర సేవా షరతులు

3. [5]*** ప్రధాన ఎన్నికల కమీషనరుకు [6][మరియు ఇతర ఎన్నికల కమీషనర్లకు], సర్వోన్నత న్యాయస్థానపు న్యాయమూర్తి యొక్క వేతనమునకు సమానమైన వేతనము చెల్లించబడవలెను: వేతనము.

[7]* * * * * *

---

1. (1-10-1993 నుండి) "మరియు విషయములకు" అను పదములకు బదులుగా 1994లోని 4వ చట్టపు 2వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది.
2. (1-10-1993 నుండి) "ప్రధాన ఎన్నికల కమీషనరు మరియు ఇతర ఎన్నికల కమీషనర్ల (సేవా షరతులు)" అను పదములకు బదులుగా 3వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా ఉంచబడినది.
3. (1-10-1993 నుండి) 4వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా చొప్పించబడినది.
4. (1-10-1993 నుండి) ఖండము (బి)ను ఖండము (సి)గా 4వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా తిరిగి అంకె వేయబడినది.
5. (1-10-1993 నుండి) "(1)" బ్రాకెట్లు మరియు అంకె 5వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా వదిలివేయబడినది.
6. (1-10-1993 నుండి) 5వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా చొప్పించబడినది.
7. (1-10-1993 నుండి) కొన్ని బ్రాకెట్లు, అంకె మరియు పదములు 5వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా వదిలివేయబడినవి.

అయితే, ఒక వ్యక్తి ప్రధాన ఎన్నికల కమీషనరుగా లేదా సందర్భానుసారము ఎన్నికల కమీషనరుగా పదవిని స్వీకరించు తేదీకి ముందు యూనియను ప్రభుత్వము క్రింద లేదా రాజ్య ప్రభుత్వము క్రింద లోగడ చేసిన సేవ విషయములో పించను (అశక్తత లేదా గాయము పించను కాక ఇతరమైన పించనును) స్వీకరిస్తున్నట్లయితే లేదా అట్లు పొందుటకు అర్హతను కలిగివున్నట్లయితే, ప్రధాన ఎన్నికల కమీషనరుగా లేదా సందర్భానుసారము ఎన్నికల కమీషనరుగా చేయు సేవకు సంబంధించి అతని వేతనము నుండి-

(ఎ) ఆ పించను మొత్తమును; మరియు

(బి) లోగడ ఆయన చేసిన సేవ విషయములో ఆయనకు రావలసి ఉండునట్టి పించను భాగము స్థానే, ఆయన మార్పిడి చేసుకొనిన విలువను స్వీకరించి ఉన్నట్లయితే, పించనులో ఆ భాగపు మొత్తమును

– తగ్గించవలసి ఉండును.

పదవీకాలము.

4. ప్రధాన ఎన్నికల కమీషనరు లేదా ఎన్నికల కమీషనరు, ఆయన పదవిని చేపట్టిన తేదీ నుండి ఆరు సంవత్సరముల కాలావధిపాటు పదవిని కలిగివుండవలెను:

[1][అయితే, ప్రధాన ఎన్నికల కమీషనరు లేదా ఎన్నికల కమీషనరు సదరు అరవై సంవత్సరముల కాలావధి ముగియుటకు ముందుగానే అరవైఐదు సంవత్సరములు నిండి ఉన్నయెడల, సదరు వయస్సును కలిగివుండిన తేదీన తన పదవిని ఖాళీ చేయవలెను:]

అంతేకాక, ప్రధాన ఎన్నికల కమీషనరు లేదా ఎన్నికల కమీషనరు అధ్యక్షుని సంబోధిస్తూ తన చేవ్రాలుతో లేఖ వ్రాయుట ద్వారా తన పదవికి రాజీనామా చేయవచ్చును.

**విశదీకరణ:** ఈ పరిచ్ఛేదము నిమిత్తము, ఈ చట్టము ప్రారంభము నాటికి అవ్యవహిత పూర్వము ప్రధాన ఎన్నికల కమీషనరు లేదా ఎన్నికల కమీషనరు విషయములో అరవై సంవత్సరముల కాలమును, ఆయన పదవిని చేపట్టిన తేదీ నుండి లెక్కించవలెను.

సెలవు.

5. (1) ఒక వ్యక్తి, ప్రధాన ఎన్నికల కమీషనరుగా లేదా ఎన్నికల కమీషనరుగా పదవిని చేపట్టు తేదీకి అవ్యవహితపూర్వము, ప్రభుత్వ సేవలో ఉన్నట్లయితే, అటు తరువాత కాకుండా పదవిలో ఉన్న సమయములో, అట్టి తేదీకి ముందు ఆయన చెందియుండిన సేవకు తత్సమయమున వర్తించదగు నియమములను అనుసరించి సెలవు మంజూరు చేయవచ్చును. మరియు 6వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని అట్టి తేదీనాటికి అతని జమలో ఉన్న సెలవు మొత్తమును ముందుకు తెచ్చుకొనుటకు ఆయన హక్కు కలిగివుండవలెను.

(2) ప్రధాన ఎన్నికల కమీషనరు లేదా ఎన్నికల కమీషనరుగా నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తి, భారత పరిపాలక సేవయొక్క సభ్యునికి వర్తించు తత్సమయమున అమలునందున్న నియమములను అనుసరించి సెలవును మంజూరు చేయవచ్చును.

(3) ప్రధాన ఎన్నికల కమీషనరు లేదా ఎన్నికల కమీషనరుకు సెలవు మంజూరుచేయుటకు లేదా తిరస్కరించుటకు మరియు ఆయనకు మంజూరు చేయబడిన సెలవును ప్రతి సంహరించుటకు లేదా తగ్గించుట కొరకైన అధికారము రాష్ట్రపతియందు నిహితమై ఉండవలెను.

---

1. (1-10-1993 నుండి) మొదటి వినాయింపునకు బదులుగా, 1994లోని 4వ చట్టపు 6వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినది.

6. (1) ఒక వ్యక్తి ప్రధాన ఎన్నికల కమీషనరు లేదా ఎన్నికల కమీషనరుగా పదవిని చేపట్టుటకు అవ్యవహితపూర్వము ప్రభుత్వ సేవలో ఉండి, సదరు ప్రధాన ఎన్నికల కమీషనరు లేదా ఎన్నికల కమీషనరుగా పదవిలో చేరు తేదీనాడు పదవీ విరమణ చేసినట్లుగా భావించబడవలెను. ఆయన చేసివుండిన సర్వీసులో పింఛను కొరకు గణన చేయుటలో కొనసాగుతున్న ఆమోదిత సర్వీసుగానే లెక్కకట్టవలెను. ఎన్నికల కమీషనర్లకు చెల్లించదగు పింఛను.

(2) ప్రధాన ఎన్నికల కమీషనరు [1][ఉప-పరిచ్ఛేదము (3)] లేదా రాజీనామా ద్వారా] ఏ రీతిలోనైనను [2][లేదా ఎన్నికల కమీషనరు] తన పదవిని వదిలిపెట్టినయెడల, ఆ విధముగా త్యజించిన మీదట-

(ఎ) ఆయా సమయములందు సవరించబడినట్లుగా ఉండునట్టి సర్వోన్నత న్యాయస్థానపు న్యాయమూర్తుల (సేవా షరతుల) చట్టము, 1958 (1958లోని 41వది) యొక్క అనుసూచిలోని భాగము-III యొక్క నిబంధనలను అనుసరించి, సర్వోన్నత న్యాయస్థానపు న్యాయమూర్తికి చెల్లించదగు పింఛనుకు సమానమైన పింఛనుకు; మరియు

(బి) సదరు చట్టము క్రింద మరియు ఆయా సమయములందు సవరించబడినట్లుగా ఉండునట్టి అందు చేయబడిన నియమముల క్రింద (పింఛను మార్పిడితో సహా) అట్టి పింఛను, కుటుంబ పింఛను, సర్వోన్నత న్యాయస్థానపు న్యాయమూర్తికి అనుమతించదగు ఉపధానమునకు

– ఆయన హక్కు కలిగివుండవలెను.

[3] * * * * * *

[4][(3)] రాజీనామా ద్వారా ప్రధాన ఎన్నికల కమీషనరు లేదా ఎన్నికల కమీషనరు పదవిని విడిచిపెట్టిననే తప్ప,-

ఈ క్రింది సందర్భములలో, ఈ చట్టము నిమిత్తము-

(ఎ) 4వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన కాలావధిని ఆయన పూర్తిచేసినట్లు; లేదా

(బి) ఆయన అరవైఐదు సంవత్సరములు పూర్తి చేసినట్లు [5]*** లేదా

(సి) అనారోగ్యము వలన అవసరమైనట్లుగా వైద్య ధ్రువపత్రము ద్వారా ఆయన తన పదవిని విడిచిపెట్టినట్లు.

---

1. (1-10-1993 నుండి) 7వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా చొప్పించబడినది.
2. (1-10-1993 నుండి) "ఉప-పరిచ్ఛేదము (4)"నకు బదులుగా 7వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా ఉంచబడినది.
3. (1-10-1993 నుండి) ఉప-పరిచ్ఛేదము (3), 7వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా వదిలివేయబడినది.
4. (1-10-1993 నుండి) 7వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా ఉప-పరిచ్ఛేదము (4) ఉప-పరిచ్ఛేదము (3)గా తిరిగి అంకె వేయబడినది.
5. (1-10-1993 నుండి) "లేదా సందర్భానుసారము అరవైరెండు సంవత్సరములు" అను పదములు 7వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా వదిలివేయబడినవి.

సాధారణ భవిష్య నిధికి చందా ఇచ్చుటకు హక్కు.

7. ప్రధాన ఎన్నికల కమీషనరుగా లేదా ఎన్నికల కమీషనరుగా పదవిని కలిగివున్న ప్రతి వ్యక్తి, సాధారణ భవిష్య నిధికి (కేంద్ర సేవలు) చందా ఇచ్చుటకు హక్కు కలిగివుండవలెను.

సేవ యొక్క ఇతర షరతులు.

8. ఈ చట్టములో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప, ప్రయాణ భత్యము, అద్దెలేని నివాస వసతి మరియు సదరు అద్దెలేని వసతి విలువపై ఆదాయపు పన్ను మినహాయింపు, వాహన సదుపాయములు, ఆతిధ్య భత్యము, వైద్య సదుపాయములు మరియు [1][సర్వోన్నత న్యాయస్థానపు న్యాయమూర్తుల (సేవా షరతుల) చట్టము, 1958 (1958లోని 41వది) యొక్క అధ్యాయము-IV క్రింద సర్వోన్నత న్యాయస్థానపు న్యాయమూర్తికి తత్సమయమున వర్తించదగునట్టి ఇతర సేవా షరతులు మరియు దానిక్రింద చేసిన నియమములు ప్రధాన ఎన్నికల కమీషనరు మరియు ఇతర ఎన్నికల కమీషనరులకు సాధ్యమైనంత వరకు వర్తించవలెను.]

## [2][అధ్యాయము-III

## ఎన్నికల కమీషను యొక్క వ్యవహార నిర్వహణ

ఎన్నికల కమీషను యొక్క వ్యవహార నిర్వహణ.

9. ఎన్నికల కమీషను యొక్క వ్యవహార నిర్వహణ ఈ చట్టపు నిబంధనలను అనుసరించి ఉండవలెను.

ఎన్నికల కమీషనుచే వ్యవహార పరిష్కారము.

10. (1) ఎన్నికల కమీషను ఏకగ్రీవ నిర్ణయము ద్వారా తన కార్యకలాపముల కేటాయింపు ప్రక్రియను క్రమబద్ధము చేసుకొనుటతో సహా తన వ్యవహార నిర్వహణను కూడా ప్రధాన ఎన్నికల కమీషనరు మరియు ఇతర ఎన్నికల కమీషనర్ల మధ్య కేటాయింపును కూడా క్రమబద్ధము చేసుకొనవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప, ఎన్నికల కమీషను యొక్క అన్ని వ్యవహారములు సాధ్యమైనంత వరకు ఏకగ్రీవముగానే నిర్వహించబడవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలకు లోబడి ప్రధాన ఎన్నికల కమీషనరు మరియు ఇతర ఎన్నికల కమీషనర్లు ఏదేని విషయములో విభిన్న అభిప్రాయములను కలిగివున్నపుడు మెజారిటీ అభిప్రాయము మేరకు అట్టి విషయమును నిర్ణయించవలెను.]

---

1. (1-10-1993 నుండి) కొన్ని పదములు 1994లోని 4వ చట్టపు 8వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినవి.
2. (1-10-1993 నుండి) 9వ పరిచ్ఛేదపు అదే చట్టము ద్వారా చొప్పించబడినది.